కథ

# చెట్టంత మనిషి

## -ఓ. కామేశ్వరి

రెండేళ్ళ క్రితం చలపతి రావు గారింటికి రెండిళ్ళ అవతల వున్న రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. మాధవరావు గారి ఇల్లు పడగొట్టి ఫ్లాట్లు కట్టడం ఆరంభించిన నాటినుంచి చలపతిరావు గారింట్లో గొడవలకి పునాది పడింది.

అప్పటివరకు ఏ మాటకామాటే చెప్పకోవాలి. సరస్వతి మామగార్ని భయభక్తులతో శ్రద్ధగావే చూసేది. అత్తగారు ఆరేళ్ళ కిందట పోయి పెత్తనం సరస్వతి చేతిలోకొచ్చాక సరస్వతి మామగారిని బాగావే చూసుకునేది. ఎందుకు చూసుకోదూ, అద్దె డబ్బులు మిగలడమే కాదు, బ్యాంక్ మంచి ఇంటి అద్దె కూడా వుచ్చుకునేవారు వూరికే ఇంట్లో వుండి. చలపతిరావు ఖచ్చితమైన మనిషి! 'వా తిండి ఖర్చు' అంటు నెలకింద ఫస్టున పెన్షన్ రాగావే యిచ్చేవాడు. ఆయనేం చిన్నాచితకా ఉద్యోగం కాక రోడ్లు భవనాల సూపరింటెండెంట్ ఇంజనీరు చేసి రిటైరయినవాడు. చలపతిరావు గారి భార్య పోయాక ఆ వూరు బ్యాంక్‌కి ట్రాన్సఫర్ అయి వచ్చిన ప్రభాకర్ తండ్రి ఒక్కడూ వున్నాడన్న కారణాన ఆ యింట్లో స్థిరపడ్డాడు. అంతే అప్పటివరకు సక్రమంగానే జరిగింది. అదిగో, ఆరోజు మాధవరావు గారిల్లు పడగొట్టిన వార్త సరస్వతికి తెలిసి అంతా వాకబు చేసి చాలా సంబరంగా (పక్కిల్లు పడగొట్టడం వల్ల వచ్చిన సంబరం కాదది) మొగుడు దగ్గిరకొచ్చి ఆ వార్త వివరాలు మొగుడి చెవిన వేసింది. 'గజం ఐదువేలటండి. వాళ్ళకి, వాళ్ల ముగ్గురు పిల్లలకు తలో ఫ్లాటు ఇచ్చి, పైన చెరో రెండు లక్షలు క్యాష్ యిస్తారట. అందరికీ చక్కగా తలో ఇల్లు అమరుతుంది. వాటాలు గొడవలు లేకుండా' చాలా ఉత్తేజంగా అంది. వినడం అయితే విన్నాడు గాని సరస్వతిలా అతను సంబరపడలేదు. 'అబ్బ ఈ ముప్పై ఏళ్లలో ఎంత పెరిగాయి ధరలు – వాన్న కొన్నప్పుడు ఆరు రూపాయలు'.

"అదే చెప్తున్నా. మనము అలా ఫ్లాటు కట్టడానికిచ్చేస్తే..."

"వాన్న వప్పకోరు..." సగంలోనే సరస్వతి ఉత్సాహం మీద నీళ్లు చల్లాడు ప్రభాకర్.

"ఎందుకొప్పకోరు. చక్కగా పిల్లలందరికీ తలో యిల్లు యిచ్చి పైన డబ్బు కూడా వస్తుంటే చేదా, మహారాజులా వప్పకుంటారు" చాలా నమ్మకంగా అంది.

తండ్రి సంగతి తెలిసిన ప్రభాకర్ మాట్లాడలేదు. 'మీరు చెప్పి ఇప్పించండి. ఈ కాస్త యిల్లు ఏం పంచుకుంటాం. చక్కగా మోడర్న్ ఫ్లాటు. పైగా రెండు లక్షల క్యాష్ వస్తుంది. మీ అన్నతమ్ములికి రెండు, ఆయనకి ఒకటి, యింకా ఆడపిల్లలిద్దరికీ ఇచ్చుకోవచ్చు' కలల్లో అంతస్తులు లేపేస్తూ అంది సరస్వతి.

"వాన్న వప్పకోరు. అయన బతికుండగా అది జరగదు. ఈ తోట, ఈ యిల్లు ఆయన పడగొట్టనీయరు – ఈ మొక్కలు అన్నీ ఆయన ప్రాణం. ఆయన సంగతి వాకు తెలుసు" ఖచ్చితంగా అన్నాడు.

'చెప్పి చూడమంటే అన్నీ మీరే అంటారు. ఎప్పుడూ యింతే' కోపంగా వెళ్లిపోయింది.

భార్య దగ్గర అలా అన్న ఆమె తెచ్చిన ప్రస్తావన ప్రభాకర్‌లోనూ ఆశ పుట్టించింది. మర్నాడు కాఫీ తాగుతూ ఆ ప్రస్తావన తెచ్చాడు. "అదా, ఆ చప్పళ్ళు! కట్టి ముప్పై ఏళ్ళన్నా కాలేదు, ఒక తరం అన్నా గడవలేదు, అప్పుడే ఇల్లు కూలగొట్టడం ఏమిటి – బోలెడు చెట్లు – పాపం ముచ్చటగా వాలాగే మొక్కలు వేయించుకున్నాడాయనామా. అంతంత పెద్ద చెట్లు కూల్చేస్తారా. వప్పకున్నాడా ఆయన..."

'ఎందుకు వప్పకోడు. అందరికీ తలో ఇల్లుఅంటే ఆశేకదా వాన్నా... ఈ రోజుల్లో వేరే ఇల్లు కట్టాలన్నా, ఫ్లాటు కొనాలన్నా ఎన్ని లక్షలు కావాలి. కానీ ఖర్చు లేకుండా అందరికీ తలో యిల్లు అమరుతూంటే ఎందుకు వద్దంటారు. వాన్నా... మనమూ అలా ఫ్లాట్లు కట్టించుకుంటే...' ప్రభాకర్ మాట పూర్తికాకుండానే చలపతిరావు విసురుగా కాఫీ గ్లాసు కిందపెట్టి తీక్షణంగా చూశాడు. 'మతి పోయిందా. ఇల్లు, ఇంత చక్కని తోట, కాయ, పళ్లిచ్చే తోట – యివన్నీ చంపుకోవడమా, పాడు ఫ్లాట్లకోసం, ఒకరిని చూసి ఒకరు... రోజురోజుకు డబ్బాశ ఎక్కువైపోతూంది లోకంలో. పచ్చని చెట్లని నరికేసి కాంక్రీటు జంగిల్ చేస్తున్నారు" కోపంగా వెళ్లిపోయాడాయన. ఆయనకి మొక్కలతో, చెట్లతో వున్న అనుబంధం అలాంటిది మరి!

* * *

చిన్నప్పటి నుంచి మొక్కలంటే ఆయనకు ప్రాణం. ఏ పండు తిన్నా గింజలు తీసుకెళ్ళి పాతడం, అది మొక్క మొలవంగానే సంబరంగా దానికి పసిపాపలా. నీళ్ళు పోస్తూ పెంచి పెద్దవుతుంటే మురిసిపోయేవారు. 'అలా పాతిన గింజల మొక్కలు సరిఅయిన కాయలు కాయవురా' అనేది తల్లి –అయినా ఆయన వినేవాడు కాదు.

పెద్దయ్యాక – ఆయన ఉద్యోగరీత్యా ఏ

**ఆయనకు చెట్టంటే ప్రాణం. అయన కుటుంబానికి మాత్రం బ్యాంక్‌లో అకౌంటూ, వుండడానికి ఫ్లాటూ కావాలి. నేటి అపార్ట్‌మెంట్స్ సంస్కృతి మీద ఓ పెద్దాయన తిరుగుబాటు. అందుకే అయన చెట్టంత మనిషి!**



వూర్లోనూ రెండు మూడేళ్లుకంటే వుండకుండా ట్రాన్స్ఫర్ అవుతుండడంతో మొక్కలు పెంచాలన్న కోరికే తీరలేదు.

ఇంకో ఆరేడేళ్లకు రిటైరవుతావనగా ప్రభుత్వ ఆఫీసర్లకు హైదరాబాద్‌లో శ్రీనగర్ కాలనీలో స్థలాలు చవగ్గా యిస్తున్నారని తెలిసి ఆయనా అప్లైచేసి ఎనిమిది వందల గజాలు ఐదువేలకు కొన్నాడు. కొన్నాక వెంటనే ఆయన చేసిన తెలివైన పని చుట్టూ ప్రహరీగోడ కట్టించి రకరకాల పళ్ల మొక్కలు నాటించారు. రెండు కొబ్బరి, మూడు మామిడి చెట్లు, పనస, జామ, సపోట, నిమ్మ ఒకటేమిటి మంచి అంటు మొక్కలురాజమండ్రి, కడియం అవి వెళ్లి కొని స్వయంగా తెచ్చి నాటించి, వాటి సంరక్షణకు ఓ మనిషిని గుడెసె వేసుకుని స్థలంలో వుండి చూసేట్టు ఏర్పాటు చేశారు. తను రిటైరయి వచ్చేనాటికి మొక్కలు పెరిగి పెద్దవవుతాయని ఆయన ఉద్దేశం.

ఆయన రిటైరవడానికి ముందు రెండేళ్ళు హైదరాబాద్ బదిలీ అవడంతో, అద్దె ఇంట్లో వుండి ఇల్లు కట్టడం ఆరంభించాడు. ఓ నాలుగు వందల గజాలలో ఇల్లు కట్టి మిగతా స్థలం ముందు వూల తోటకి, వెనక కూరగాయ మొక్కలకు కేటాయించారు. నీతి, నిజాయితీతో ఉద్యోగం చేసి, విరమణ చేశాక ఆయన లోకం మొక్కలే అయ్యాయి. "మీ తోటివారంతా మంచి కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించుకున్నారు, లేదంటే కన్సల్టెన్సీలు మొదలుపెడితే మీరేమిటి ఏభై ఎనిమిదేళ్ళకే ఇంట్లో కూర్చుంటావంటూరు. ఇంట్లో వుండి నా ప్రాణం తీస్తారు యింక, మీకు పుణ్యం వుంటుంది ఏదన్నా ఉద్యోగం చేసుకోండి" అంది భార్య సగం విసుగు, హాస్యం మేళవించి.

'ఇన్నాళ్ళు ఉద్యోగం పెళ్లాం పిల్లలను పోషించడానికి, యిప్పుడు యివిగో ఈ చెట్లని పెంచి పోషించడమే నా ఉద్యోగం. ఇప్పడ న్నా నా సరదా తీర్చుకోనీ – మన పెన్షన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ మనిద్దరికి చాలులే" అన్నారాయన.

అప్పటికి పెద్దకొడుకు కంపెనీలో ఇంజనీరుగా బెంగుళూరులో ఉద్యోగం. పెద్దకూతురు భర్త లాయ



## కరిష్మాని దెబ్బకొట్టిన రవీనా

వరుసగా కరిష్మా కపూర్, గోవిందాలతో సినిమాలు తీసే డేవిడ్ థావన్ రూటుమార్చి రవీనాని బుక్ చేసుకోవడం మొదలుపెట్టాడు. అక్షయ్ కుమార్ వదిలివేయడంతో రవీనా ఇలా ఊరు మీద పడి కన్పించిన అందర్నీ తన అందాలు ఎర చూపించి వల్లో వేసుకుంటుంది' అంటూ తన అక్కసును వెళ్ళబోసుకుంది కరిష్మా.

రుగా రాజమండ్రిలో మంచి ప్రాక్టీసు, రెండో అల్లుడు కాకినాడలో డాక్టరు, రెండో కొడుకు రెండేళ్ళుగా బ్యాంక్‌లో ఉద్యోగం – అందరికీ పెళ్ళిళ్ళయి బాధ్యతలు తీరిన ఆయన నిజంగానే తన సమయం అంతా మొక్కల మధ్యే గడిపారు.

ఆయన రిటైరయ్యేనాటికి మొక్కలన్నీ పెరిగి పెద్దవయ్యాయి. కొబ్బరి చెట్లు గున్న ఏనుగుల్లా పొట్టిగా బలంగా వయసొచ్చిన కన్నెపిల్లల్లా పెరిగాయి. జామ చెట్టయితే అప్పుడే పూవులు పిందెలు పెట్టడం ఆరంభించింది. సపోటా చిటారు కొమ్మన పూత కనిపించింది. మామిడి చెట్లు నవనవలాడుతూ కాపురానికొచ్చిన కొత్త పెళ్లికూతుర్లా వున్నాయి. యింక మళ్లీ ఏడు చూడండి బాబూ అన్నీ కాపురానికి అందుకుంటాయి అన్నాడు మాలి. ముందుజాగాలో మంచిజాతి గులాబిలు, కనకాంబరాలు, చామంతి, రకరకాల మందారాలు, గన్నేరులు నాటించారు. వెనకాతల పెరట్లో నీళ్లు పోయే చోట అరడజను మంచి అరటిచెట్లు, వంగ బీర, బెండ రకరకాల కూరల మొక్కలు వానాకాలంలో నాటించారు. అనప, గుమ్మడి పాదులకి పందిర్లు వేయించారు.


తెల్లారి కాఫీ తాగింది మొదలు ఆయనకి తోటే సర్వస్వం – గొప్పలు తవ్వించడం, ఎండు కొమ్మలు కత్తిరించడం, ఎండాకులు, చీడ ఏరిపారేయడం, ఎరువులు వేయించడం, మందులు కొట్టించడం, ఏ చెట్టు చిగిర్చిందో, ఏ చెట్టు పిందె పెట్టిందో అన్నీ లెక్కే ఆయనకి. మొదటి జామపండు దోరగా పండగానే సంబరంగా ఆ ఒక్క కాయే అందరికీ తలో ముక్క కోసిపెట్టి సంబరపడిపోయాడు. మామిడి చెట్టు పిందె పడిందగ్గర నుంచి తెల్లారి రాలిన పిందెలు చిన్నపిల్లాడిలా పోగుచేసి 'ఈ లేత పిందెలు ఆవబద్దలు వేయవే' అనేవారు. ఇంకాస్త పెద్దవయ్యాక రాలిన పిందెలు ఏరి తెచ్చి 'మెంతి బద్దలుకి బాగుంటాయి పడేయి' అనేవారు. కాయ పెద్దయి రాలితే 'ఈ కాయ పప్పులోకి యివాళ వేయి. రేపీకాయ కొబ్బరి పచ్చడిలో వేయి' వురమాయించేవారు. అరటి గెల పడితే కాయలన్నీ ఒక్కసారి గెల కోయకుండా చెట్టునే వుంచి రెండేసి కాయలు కోయించి ఇచ్చేవారు కూరకి. 'ఈ అరటి వువ్వు పెసరపప్పులో వేయి' అంటూ అరటి వువ్వు వలిచి ఇచ్చేవారు. 'బాగానే వుంది పిచ్చి, రిటైరయ్యాక చెట్ల పిచ్చితో పాటు తిండిపిచ్చి ఎక్కువైంది' భార్య విసుక్కునేది. సపోటాలు పక్షులు, ఉడతలు తినేస్తున్నాయని చెట్టుకొమ్మలకి ఖాళీ డబ్బాలు మోగేట్టు వేలాడదీసేవారు. ఆ ఏడాది ఎండాకాలంలో మొదటి పనస పండు పండితే పచ్చగా బంగారంలా మెరిసిపోతూ కొబ్బరి ముక్కలా పెళుక్కున విరిగి రుచిగా వున్న ఆ పండు చూసి 'ఎంత మంచి జాతి చెట్టో చూడండ్రా' అంటూ ఎండాకాలం సెలవులకి పిల్లలు, మనవలు అందరూ వున్నప్పుడు పడిందని పిల్లలంతా తింటుంటే మురిసిపోయేవారు.

ఇంక మామిడి చెట్లు కాయడం ఆరంభించాక మాగాయికి సువర్ణ రేఖ, ఆవకాయకి చిన్నరసాలు దింపించేవారు. 'కాయప్పుడు ఎంత పుల్లగా వుంటే పండయ్యాక అంత తీపి వుంటుంది. ఊరగాయలయ్యాక కాయంతా కోయించి కావకాసి పండించేవారు. రోజూ ఉదయం పండిన పళ్లు తీయడం, మిగిలేవి కాస్త మెత్తబడ్డవి పైవరసలో పెట్టడం – పండినవన్నీ నీళ్లలో వేసి పెట్టేవారు. 'పండి నీళ్లలో నానితే వేడి చేయొద్దురా' అంటూ అంతా భోజనాలకు కూర్చున్నాక పళ్లు తీసి పండు మెత్తగా పిసికి ఒక్కొక్కరి కంచాల దగ్గిర పెట్టేవారు. 'పండు మెత్తగా చేయకపోతే రసం పల్చగా వుండదర్రా – అయ్యో ఈ కాలం పిల్లలకు పండు ఎలా తినాలో కూడా తెలియదు [illegible] అనేవారు. 'నాన్నా బజార్లో కొనే ప[illegible] ఈ రుచి రాదు' అనేవారు కూతుళ్లు. 'అవునమ్మా. ఎలా వస్తుంది, లేబరువు కాయలు బలవంతాన పండబడితే రుచి వస్తుందా. చెట్టున కాయ ముదరాలి, పలకమారాలి, అప్పుడు దించాలి' అనేవారు. పిల్లలంతా పళ్లు మెచ్చుకుంటూ తింటుంటే ఆయన కడుపు నిండిపోయేది. రసాలయ్యాక బంగినపల్లి దింపించేవారు. పదేళ్లల్లో చెట్లు పెద్దవయి, అన్ని కొమ్మలు కలిసిపోయి ఎక్కడా ఎండ పొడ పడేది కాదు. ఎండకాలం వస్తే చాలు పిల్లలంతా చెట్ల కింద చేరి కారమ్స్, చెస్ ఆడుకునేవారు. కరెంటు పోతే అంతా మంచాలు వేసుకుని చెట్లకిందే కూర్చోడం. పడుకోడం చిన్నాపెద్దా – మీ ఇల్లు పర్ణశాలలా వుంటుంది – ఎంత చల్లగా వుంది మీ యింట్లో అనేవారు యిరుగు పొరుగు. ఇంట్లో చెట్లకాయలు, పళ్లు తిన్నన్ని తిని యిరుగు పొరుగు ఎన్ని పంచిపెట్టేవారో! శీతాకాలం, వర్షాకాలం వస్తే ఇంట్లో ఊటిలో వున్నట్టే చల్లగా అయిపోయేవి గదులు – 'ఎండ పొడ రావడం లేదు బాబూ, బట్టలన్నీ చెమ్మగిల్లి పోతున్నాయి. చీకటి గుయ్యారంలా వుంది కొంప, కిటికీ దగ్గర కొమ్మలన్నీ కొట్టించండి మహాప్రభో' అని భార్య గోల పెడితే తప్పనిసరిగా వర్షాకాలం కిటికీల దగ్గర కొమ్మలు కొట్టించేవారు. దానికే ఆయనకి తన కాళ్లో, చేతులో కొట్టించినట్టు బాధపడేవారు. వువ్వులయితే సరే



## ఊర్మిళ ఏమంటోందంటే..

'రామ్ గోపాల్ వర్మ నాతో సినిమాలు తీసినంత మాత్రాన అతణ్ణే పూర్తిగా నమ్ముకుని వున్నాననుకుంటే పొరపాటు. నేను నటించిన అందరు దర్శకుల్ని పూర్తిగా నమ్ముతాను. వారు చెప్పినట్టు నడుచుకుంటాను. కాని నానుంచి కావలసిన దానిని పూర్తిగా కొల్లగొట్టుకోవడం మాత్రం రాముకి తెలిసినంతగా మిగిలిన వారికి తెలియదు' అంటోంది ఊర్మిళ.



## కారాలు మారుతున్న అంజల

సల్మాన్ ఖాన్ తమ్ముడు సొహెయిల్ ఖాన్ తీసిన 'ప్యార్ కియాతో డర్ నా క్యా' సినిమాలో ఒక హీరోయిన్ అయిన అంజలా జవేరి ఈ మధ్య సొహెయిల్‌ని తిట్టిపోస్తోంది. కారణమడిగితే ఒక 'చిన్న' విషయంలో అతనితో ఏకీభవించకపోవడంతో, ఆ సినిమాలో తాను నటించిన చాలా సీన్లు కట్ చేశాడట. పబ్లిసిటీలో కూడా అంజలాని ప్రక్కకి నెట్టేశాడట. ఇంతకీ ఆ 'చిన్న విషయం' ఏమై వుంటుందో?

సరి. ఏ కాలంలో ఆ వువ్వులు – దేముడి మందిరం అంతా రకరకాల మందారాలు, గన్నేరులతో కళకళలాడేది. ఎండాకాలం వస్తే మల్లెలు, సన్నజాజులు యిరుగు పొరుగు పంచిపెట్టేవారు. అరటి గెలలయితే ఒకటి, చెల్లగా ఒకటి పండేది. కొబ్బరయితే గత ముప్పై ఏళ్ళలో ఒక్క కాయ బయట కొనలేదు. గోడల మీదకి, పందిర్ల మీదకి ఎక్కించిన తియ్యగుమ్మడి, బూడిద గుమ్మడి ఎన్ని వడియాలు పెట్టినా, ఎందరికి పంచినా కరిగేవి కావు – చుట్టాలంతా వచ్చి అడిగి పట్టుకెళ్లేవారు. ఏ బంగాళాదుంప, ఉల్లిపాయ తప్ప కూరలు ఏ సీజనులో ఆ కూరలు నవనవలాడుతూ కాసేవి.

వయసు మళ్లినా, ఓపిక తగ్గినా మొక్కల పని మాత్రం ఆయన మానలేదు. తను చెయ్యలేకపోయినా మనిషి వెంట వుండి చేయించేవారు. పిల్లలు పెరిగి పెద్దయ్యి వృద్ధిలోకి వచ్చినప్పుడు కూడా కలగని ఆనందం ఆయనకి కాయ పండ్లు యిచ్చే చెట్లని చూసినపుడు కలిగేది.

ఆ ఎండాకలం సెలవుల్లో పెద్దకొడుకు, కూతుర్లు వచ్చినప్పుడు తమ్ముడి మాటలకి వంతపాడాడు పెద్దకొడుకు. 'నాన్నా ఈ ఐడియా బాగానే వుంది కదా నాన్నా. మా అందరికీ తలో ఇల్లు వస్తుంటే మీరు ఎందుకు అభ్యంతరం చెప్తున్నారో నాకర్థం కావడం లేదు' అన్నాడు ఆ ప్రసంగం లేవనెత్తి. చలపతిరావు కొడుకు వంక చూసి 'నీక్కావలిస్తే ఈ యింటిమీద మేడ కట్టుకో – నే పోయాక నీ తమ్ముడు కింద వాటా తీసుకుంటాడు' అన్నారు నిష్కర్షగా.

"ఏం నాన్నా ఆడపిల్లలకు పసువు కుంకం కింద ఓ యిల్లు ఇచ్చే అవకాశం వుండగా యిస్తే తప్పా–' అన్నారు కూతుర్లిద్దరూ కాస్త నిష్ఠూరంగా.

'ఏం శకుంతలా మీకు రాజమండ్రిలో యిల్లుందిగా. ఏం జానకీ మీ ఆయన మూడు గదుల ఫ్లాటు కొన్నాడు గదా కాకినాడలో..'

"మాకు మొగుళ్ళు కొనలేదనా – మా పేర పోనీ వుట్టింటి మంచి వచ్చే అవకాశం వుంది గదా అని ఆశపడ్డాం' కూతుళ్లు మొహం మాడ్చుకున్నారు.


'చూడండ్రా. మా నాన్న నాకేం యిల్లు కట్టించి ఇవ్వలేదు. ఇది నా స్వార్జితం. మీకు చదువులు చెప్పించాను, పెళ్లిళ్లు చేశాను. అంతవరకే నా బాధ్యత ఇంక ఇల్లే కట్టుకుంటారో, ఫ్లాటే కొంటారో మీ ఇష్టం... నేను బతికివున్నాళ్లు ఈ ఇల్లు ఈ తోట ఇలాగే వుంటుంది' అన్నారాయన.

పిల్లలంతా ముఖాలు మాడ్చుకున్నారు. అందరి కంటె ఎక్కువ నిరాశపడింది సరస్వతి. ఆరోజు నుంచి అవకాశం దొరికినప్పుడల్లా మామగారి స్వార్థాన్ని పిల్లిమీద, ఎలక మీద పెట్టి సాధించేది. 'పిల్లల మీద లేని ప్రేమ ప్రాణంలేని చెట్లమీద ఏమిటో. ఎక్కడా చూడలేదని' పనిమనిషి దగ్గర, పాలవాడి దగ్గర ఉక్రోషం వెళ్లగక్కేది. 'కన్నపిల్లలని లేదు, వాళ్ల మంచిచెడ్డలు అక్కర లేదు, వాళ్ల సుఖం సంతోషం కంటే ఏం కావాలి అని ఏ తండ్రన్నా అనుకోవాల్సిందిపోయి పగపట్టినట్టు ఈ శత్రుత్వం ఎక్కడా చూడలేదు, మేం ఏం అన్నాం అందరికీ తలో యిల్లు అమురుతుందని ఆశించడం తప్పా.: పెదాయన పెద్దమనసు చూపించాలి గాని ఇలా అడ్డుగోడలా నిలవడం ఎక్కడన్నా విన్నామా...! ఈ రకం మొదట్లో చాటుమాటుగా అనేదల్లా ఆయన వింటున్నారని తెలిసీ వినేటట్టు గట్టిగా అనడం మొదలుపెట్టింది. 'ఈ పాడు చెట్లు మాకు సవతులయి కూర్చున్నాయి'. పిల్లలు తాతగారు వింటారమ్మా అంటే 'వినసీ నాకేం భయమా, వున్నమాట అన్నాను.. లోకంలో ఎక్కడా చూడని వింత గాబట్టి అంటున్నాను' అని సాధించేది. చలపతిరావు గారు నిమ్మకు నీరెత్తినట్టు వినీవిననట్టుండేవారు. కోడలికి జవాబు చెప్పాల్సిన అవసరం నాకేం లేదనట్టు, జవాబెందుకు యీయాలి అన్నట్టు పట్టించుకునేవారు కాదు. ఎంత వాగినా మామగారు వూరుకోవడంతో సరస్వతి మరింత మండిపడేది. జవాబు చెబితే ఒకటికి రెండనవచ్చు. నోరే విప్పని మనిషిని ఇంకేం అనగలదు. ఆ విసుగు. కోపం మొగుడి మీద చూపి మొగుడి చేతకానితనాన్ని ఎత్తిచూపి కసి తీర్చుకునేది. మామగారు బతికుండగా ఆ యిల్లు పడగొట్టనీయడు – ఎవలై వచ్చినా నిక్షేపంలా ఆరోగ్యంగా తిని తిరిగే మామగారు చావు కోసం యింకెన్నాళ్లు చూడాలో అని మనసులో లెక్కలు కట్టుకునేది. పక్కింట్లో ఆరంతస్తుల భవనం లేచింది. లోపలికి వెళ్లి చూసి పాలరాయి నేల, గ్రేనైట్ స్టోన్ వంటిల్లు, టైల్స్ బాత్‌రూం, నిగనిగలాడే కొళాయిలు అన్నీ చూసేసరికి సరస్వతి అసహనం మరింత పెరిగిపోయింది. తమ అదృష్టం మామగారి వల్ల, యీ పాడు మొక్కల వల్లే చేయిజారిపోయిందనిపించింది. ఆ పాడు మొక్కలని చంపి పారేస్తే పీడా వదులుతుంది. ముసలాడి దారికి రావచ్చు అప్పుడు అన్న బ్రహ్మాండమైన ఆలోచన వచ్చి అమలులో పెట్టింది ఓ శుభముహూర్తాన. అదే సరస్వతి చేసిన పొరపాటు. ఆమె తొందరపాటుకి చాలానే మూల్యం చెల్లించాల్సి వచ్చింది.

* * *

## మమతా వలలో మరో ప్రాణి

సినిమాలు వున్నా లేకపోయినా తన ప్రేమ కలాపాలతో ఎప్పుడూ వార్తల్లో వుండే మమతా కులకర్ణి, ఇప్పుడు కొత్తగా మనోజ్ బాజ్‌పాయ్ ('సత్య' ఫేం) తో ఎక్కడపడితే అక్కడ కన్పిస్తోంది. ఏమైనా వ్యవహారం వుందా? అని అడిగితే దాన్ని దాటేస్తూ 'కలిసి నటనలో మెలకువలు ప్రాక్టీసు చేస్తున్నాం!' అని మాత్రం చెప్పింది.



ఉదయం నుంచి చలపతిరావు గారి గుండెలు ఆవేశంతో మండిపోతున్నాయి. ఆయన మనసు ఉడికిపోతూంది. తండ్రి కళ్లముందే కన్నబిడ్డలకి విషం పెట్టి చంపాలని ప్రయత్నించినట్టు ఆయన తట్టుకోలేకపోతున్నారు. గత ముప్పై ఏళ్లుగా నీడిచ్చి, ఆకిచ్చి, కాయిచ్చి, పండిచ్చిన పచ్చని చెట్లని, అంతంత చెట్లని పురుగుల మందు కుదుట్లో పోసి చంపాలన్న ప్రయత్నాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. గత మూడు రోజులుగా మామిడి చెట్లు మూడు తలలు వాల్చి, ఆకులు ముడుచుకుపోయి వుంటే ఏదన్నా పురుగు ముట్టిందా వేరుకి అన్న అనుమానంతో మట్టి తవ్వి చూస్తే మట్టంతా ఘాటయిన మందు వాసన, ఖాళీ డబ్బా లోపల పడేసి మట్టి కప్పేశారు. చీడకి కొట్టాల్సిన మందు వేరు మొదట్లో పోస్తే చెట్టు తలవాల్చకేం చేస్తుది. విషయం తెలిసిన చలపతిరావు నిర్ఘాంతపోయారు. హడావిడి పడి చెట్ల మొదట్లో మందు కలిపిన మట్టంతా తవ్వించి తీసేసి, కొత్త మన్ను వేయించి నాలుగు బాల్చీల నీళ్లు పోయించారు... అన్ని చెట్లు ఒకేసారి చస్తే అనుమానం వస్తుందని మూడింటికి మాత్రం మందు పెట్టారు అన్న నిజం తెలిసి ఆయన తట్టుకోలేకపోయారు. తనివ్వడప్పడే ఎలాగో చచ్చేట్టు లేదు. కనీసం మొక్కలు చంపి పీడా వదిలించుకుంటే దారికి వస్తాడనుకున్నారు. కాబోలు ఎంత పాపిష్టి పని – పిల్లాపాప వున్నవాళ్లు చేయాల్సిన పనేనా... పచ్చని చెట్లని చంపుతారా... ఈ పాడు బుద్ధి కోడలికి పుట్టి వుంటుంది. చవట కొడుకు తలవూపి వుంటాడు. ఆయన అరువులు కేకలు విని సరస్వతి విసురుగా లోపల్నించి వచ్చింది.

'ఎవర్ని మీరు శాపనార్థాలు పెడుతున్నారు. ఎవర్ని తిడుతున్నారు. ఈ మాటలన్నీ మమ్మల్నేనా' దురుసుగా అంది చేతులు ఆడిస్తూ. ఆయన కోడలి వంక తిరస్కారంగా, హేయంగా చూశారు.

'పచ్చని చెట్లని చంపాలన్న దుర్బుద్ధి ఎవరికి పుట్టిందో వాళ్లనే అంటున్నాను'.

'మేం పెట్టామనా మీ ఉద్దేశం – మీరు చూశారా'.

'ఊర్లో వాళ్లు వచ్చి ఎవరూ ఇంట్లో మొక్కలు చంపాలనుకోరు..'

## రవీనా కష్టాలు

గోవిందాతో 'ఛోటే సర్కార్' అనే సరిగ్గా ఆడని సినిమా తీసిన దర్శక నిర్మాత విమల్‌కుమార్ ఇప్పుడు మళ్లీ గోవిందా, రవీనా టాండన్ హీరో హీరోయిన్లుగా 'రాజాజీ' అనే సినిమా తీస్తున్నాడు. అంతే కాకుండా రవీనా చాలా కష్టపడి పనిచేస్తుంది, టైముకి షూటింగ్‌కు వస్తుంది, శరీరాన్ని ఎలా కావాలంటే అలా వంచుతుంది (పాటల్లో మాత్రమే సుమా), నాకెంతో తృప్తినిచ్చింది అంటున్నాడు విమల్ కుమార్.



"ఆనందపండి, యింట్లో పడివున్నాం అని లోకువయ్యాం. హాయిగా మీ పెద్దకొడుకులా ఏడాదికి వారం వచ్చిపోతే మర్యాదుండేది. ముసలికాలంలో కొడుకు, కోడలు యింట్లో వుండి మంచిచెడ్డా చూస్తున్నారన్న విశ్వాసం అన్నా లేదు. చచ్చే చాకిరి చేసి మాటలు పడడం నా ఖర్మ" – సరస్వతి రాని ఏడుపు నటించింది.

"ఎవరికోసం వున్నారు. యింటద్దె కలిసివస్తుందని వున్నారు. డబ్బుచ్చుకుని మీరు తిన్నది ఇంత నా మొహాన పడేస్తున్నారు. ఈ చెట్లకి గాని ఏమయినా అయితే, అవి మళ్లీ చిగురించకపోతే అందరి అంతు చూస్తా' ఆయన ఎగిరిపడ్డారు. ఆ రోజంతా కొడుకు, కోడలు ఇలాంటి పని చేశారన్న బాధతో టిఫిను తినలేదు. మధ్యాహ్నం భోజనం చేయలేదు. ఉదయం ఇంట్లో జరిగిన రాద్ధాంతం చూసి కొడుకు తండ్రి కంటబడకుండా ఆఫీసుకి జారుకున్నాడు. సాయంత్రం అయ్యేవేళకి కోపం తగ్గొచ్చు అని ఆశించాడు. చలపతిరావు గారి మనసులో క్షోభ ఎవరికి అర్థంకాదు. ఆయన యింత పంతం పట్టి నిరాహారదీక్ష చేస్తాడని అనుకోలేదు ఎవరూ.

* * *

'అంకుల్.. మీరు మరోసారి ఆలోచించండి. యూ ఆర్ డూయింగ్ ఇన్ జస్టిస్'.

"ఏం అన్యాయం లేదు బాబూ, బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను. ఈ విల్లు మార్చి నే చెప్పినట్టు కొత్త విల్లు రాసిపెట్టు బాబు – పాత విల్లు కాన్సిల్ చేయించాలి..."

"అంకుల్. మీరు నాన్నగారు స్నేహితులు – నాన్నగారి తర్వాత మీరే నాకు పెద్దదిక్కుగా అనిపిస్తున్నారు. గత ముప్పై అయిదేళ్లుగా ఒకే వీధిలో వుంటున్న చనువుతో అంటున్నా. ఓ లాయరుగా కాక కుటుంబ స్నేహితుడిగా చెప్తున్నాను... మీరు ఆవేశంలో వున్నారు. కాస్త శాంతంగా ఆలోచించండి. ఇంకో రెండు రోజులు పోయాక రాద్దాం విల్లు..."

"బాబూ అరవింద్.. నా పిల్లలు ఎవరూ అడుక్కుతినే దుస్థితిలో లేరు. మంచి చదువులు చెప్పించాను. అంతా మంచి ఉద్యోగాలలో వున్నారు. రిటైరవడానికి యింకా టైం ఉంది. ఈలోగా లోన్లు తెచ్చుకుని ఇళ్లు కట్టుకుంటారు. కట్టుకుంటారో మానుకుంటారో అది వాళ్ల యిష్టం. అమలాపురంలో వున్న ఆరెకరాల భూమి మగపిల్లలిద్దరికి చెరిసగం, నా దగ్గరున్న కాష్ రెండులక్షలు ఆడపిల్లలిద్దరికి అని రాయి. నే వుంటున్న ఇల్లు నా స్వార్జితం. అది నా తదనంతరం వృద్ధాశ్రమానికి చెందాలి. ఈ స్థలంలో ఏ ఒక్క చెట్టు కొట్టరాదు. నా తదనంతరం కూడా ఈ ఆశ్రమం నిర్వహించేవారు ఈ షరతుకి లోబడి వుండాలి... అలా వారు నా షరతు అతిక్రమించకుండా చూడడానికి లాయరుగా నిన్ను నియమిస్తున్నాను. నీ ఫీజు ఏర్పాటు చేస్తాను' దృఢంగా చెప్పారాయన. ఆ సమయంలో బయట చెట్లమీద చినుకులు పడుతున్నాయి ప్రేమతో.



## మహేశ్వరికి బాయ్ ఫ్రెండ్స్ లేరట!

నేను పనిచేసే అందరితో ఫ్రెండ్లీగా వుంటాను కాని ప్రత్యేకించి గాఢమైన బాయ్ ఫ్రెండ్స్ ఎవరూ లేరు అంటోంది 'ఓ పనైపోతుంది బాబూ' సినిమాలో ఫ్రిజ్ పాటలో నటించిన మహేశ్వరి. అయినా చిన్నప్పటి నుంచి చుట్టూ వున్న వాళ్లని ఏడిపించడం అంటే సరదా నాకు. అందుకేనేమో ఎవరూ నాతో మరీ క్లోజ్‌గా మూవ్ కావడానికి భయపడతారు అంది. నమ్ముదామా?